



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
సెప్టెంబరు 24, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-


## మరో 1,140 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

### నిమ్స్‌లో వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



హైదరాబాద్ : ప్రభుత్వ దవాఖానలను కార్పొరేట్‌కు ఏమాత్రం తీసిపోకుండా బలోపేతం చేశామని వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టంచేశారు. రెండు రోజుల్లో 1,140 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తామని,10 రోజుల్లో పీహెచ్‌సీలకు 1,000 మంది డాక్టర్లను నియమిస్తామని తెలిపారు. త్వరలో మరో 140 మంది మిడ్‌వైఫరీలను అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. నిమ్స్ దవాఖానలో ఏర్పాటు చేసిన 'హాస్పిటల్ ఇన్ఫెక్షన్, ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ట్రైనింగ్ ప్రోగ్రాం'ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నిమ్స్ వేదికగా హాస్పిటల్ ఇన్ఫెక్షన్, ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.

## రాష్ట్ర సర్కార్‌కు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్ : పోడు భూములపై గిరిజనుల హక్కులను నిర్ధారించేందుకు జీవో 140 ప్రకారం జిల్లాల్లో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీల సమావేశాలను ఆపాలని రాష్ట్ర సర్కార్?ను హైకోర్టు ఆదేశించింది. తాము తిరిగి ఉత్తర్వులు ఇచ్చేంత వరకూ కమిటీల సమావేశాలు నిర్వహించొద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పోడు భూములపై గిరిజనుల హక్కులను నిర్ధారించేందుకు ప్రభుత్వం జీవో 140 ఇచ్చింది. దీని ప్రకారం జిల్లాల్లో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసింది. అయితే వాటిలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు చోటు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి, ములుగు జిల్లా గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలకు చెందిన గిరిజనులు వేర్వేరుగా మూడు రిట్లు దాఖలు చేశారు.

## ఉప్పల్ మ్యాచ్ కు మెట్రో స్పెషల్ ట్రైన్స్



హైదరాబాద్: ఈ నెల 25న ఉప్పల్ లో జరిగే భారత్ - ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్ కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపునున్నట్లు హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగే రోజున రాత్రి 11 గంటలకు ఈ స్పెషల్ ట్రైన్ సర్వీసెస్ ప్రారంభమై... మధ్యరాత్రి ఒంటి గంట వరకు కొనసాగుతాయని చెప్పారు. అమీర్‌పేట్, జేబీఎస్ పరేడ్ గ్రౌండ్స్ నుంచి కనెక్టింగ్ రైళ్లు ఉంటాయని తెలిపారు. ప్రత్యేక రైళ్ల సేవా సమయంలో ఉప్పల్, ఉప్పల్ స్టేడియం, ఎన్?జీఆర్ఐ స్టేషన్లలో మాత్రమే మెట్రో ట్రైన్లలోకి ప్రవేశాలు అనుమతించబడుతాయని పేర్కొన్నారు. ఇక అక్కడ నుంచి అన్ని స్టేషన్లలో బయటకు వెళ్లడానికి ట్రైన్ తలుపులు తెరుచుకుంటాయని అధికారులు చెప్పారు.

## ఎవర్ని గెలిపించాలో

# మునుగోడు ప్రజలకు బాగా తెలుసు



- ఎవర్ని గెలిపించాలో మునుగోడు ప్రజలకు బాగా తెలుసు
- గిరిజనులకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను కేసీఆర్ గుంజుకుండు
- యాదాద్రి జిల్లాలో రోడ్‌షో
- గిరిజనులకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను కేసీఆర్ గుంజుకుండు
- గుడిమల్కాపురం నుంచి సర్వేల్ దాకా రేవంత్ రోడ్‌షో

సంస్థాన్ నారాయణపురం : కాంగ్రెస్ టికెట్ ఆశించిన వారిని కొనేందుకు టీఆర్ఎస్, బీజేపీ నాయకులు గుంటనక్కల్లా ఎదురుచూశారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. డబ్బులు పెట్టి ఓటర్లను కొనడమే టీఆర్ఎస్, బీజేపీ పనిగా పెట్టుకు న్నాయని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం నుంచి సర్వేల్ వరకు రేవంత్ రోడ్ షో నిర్వహించారు. తర్వాత సర్వేల్ గ్రామంలో ఆయన మాట్లాడారు. "టీఆర్ఎస్ లీడర్లు, కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిపోయిన కొందరు నాపై ఆరోపణలు చేస్తున్నారు. జైలు కూడు తిన్న వ్యక్తితో తాము ఉండలేమంటున్నారు. నేనేం తప్పు చేసి జైలుకెళ్లలేదు. పేద ప్రజల పక్షాన కొట్లాడుతున్నందుకే కేసీఆర్ నాపై120 కేసులు పెట్టించి జైలుకు పంపించారు" అని అన్నారు. ఢిల్లీ నుంచి అమిత్ షా, గజ్వేల్ నుంచి కేసీఆర్ వచ్చారు. మునుగోడు ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా ఓట్లు అడిగే ధైర్యం వారికి ఎక్కడి నుంచి వచ్చింది. తమ దగ్గర ఉన్న దొంగ సొమ్ముతో ఓటర్లను కొని గెలుస్తామనే అహంకారంతో ఉన్నారు వాళ్లు" అని రేవంత్ ఆరోపించారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులని, ఎవర్ని గెలిపించాలో వారికి బాగా తెలుసని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గిరిజనులకు భూములు ఇస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ కృష్ణరాయన్ పల్లి, శివన్నగూడెం ప్రాజెక్టుల పేరుతో గుంజుకున్నారని, నిర్వాసితులను ఆగం చేశారని విమర్శించారు. ఇక్కడ ఓట్లడిగే హక్కు తమకే ఉందన్నారు.

### కమ్యూనిస్టుల కాళ్లు మొక్కుతుండు

"ఎన్నికల్లో గెలవడానికి కేసీఆర్ కమ్యూనిస్టుల కాళ్లు మొక్కుతున్నారు. కరీంనగర్, ఖమ్మంలో ఉండే కమ్యూనిస్టు నాయకులు క్షమించినా.. ఇక్కడి కార్యకర్తలు కేసీఆర్‌ను క్షమించడానికి సిద్ధంగా లేరు. దేవరకొండలో కాంగ్రెస్ కష్టపడి సీపీఐ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. టీఆర్ఎస్ పార్టీలోకి లాక్కున్న విషయాన్ని కమ్యూనిస్టు కార్యకర్తలు మర్చిపోలేదన్నారు.

# మాజీ ఎమ్మెల్సీపై కుట్ర చేస్తున్నారా.?

### పార్టీ అధిష్టానం అనుమతితో చేస్తున్నారా. ?



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక నాయకుడు యువజన విభాగం మొదటి రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ ముఖ్య అనుచరుడు గా మునుగోడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తిగా ఎమ్మెల్సీగా మునుగోడు నియోజకవర్గం నాయకుడిగా మునుగోడు ప్రజల ఆశీస్సులు ఉన్న నాయకుడిగా స్వగ్రాహం నారాయణపురం అయిన కర్నే ప్రభాకర్ నీ సొంత పార్టీ నాయకులే పార్టీ కార్యక్రమాలకు పిలువకపోవడం మునుగోడు నియోజకవర్గ ప్రజల్ని స్వగ్రామం ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. "కారణాలు ఏమిటి " గ్రూపు రాజకీయాలేనా" టిఆర్ఎస్ శ్రేణుల్లో అంతు పట్టని విషయం. ". పార్టీ నాయకులు తెలిసి తెలవక చేసిన సభలు సమావేశాలు కావు. రాష్ట్ర మంత్రివర్యులు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు నియోజ కవర్గ ఇన్చార్జి అందరి సమక్షంలో జరిగే కార్యక్రమాలకు. కర్నే ప్రభాకర్ ను ఆహ్వానించకపోవడం ఏమిటి అనేది ప్రశ్న ? పార్టీ శ్రేణులు అయోమయంలో ఉన్నారు. ఎందుకు జరుగుతుంది ఇలా "కారణాలు కనబడుటలేదు "పార్టీ శ్రేణులకు. మునుగోడు నియోజకవర్గం లో ఎక్కడ సభలు సమావేశాలు జరిపిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ని ఆహ్వానించకపోవడం విడ్డూరంగా ఉందని అంటున్నారు తన సొంత గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం. వనభోజనాలు ఏర్పాటు చేసిన ఆ నాయకునికి అతని అనుచరులకు ఆహ్వానం లేదు. కర్నే ప్రభాకర్ పై కుట్ర చేస్తున్నారా. ? పార్టీ అధిష్టానం అనుమతి తో ఇలా జరుగుతుందా ? రాజకీయ విశ్లేషకులకు అర్థం కాని విషయం.

# బీజేపీ కార్యకర్తలపై టీఆర్ఎస్ దాడులు చేస్తోంది



హనుమకొండ : రాష్ట్రంలో టీఆర్ఎస్ గూండా రాజకీయాలు చేస్తోందని, బీజేపీ కార్యకర్తలపై దాడులకు దిగుతోందని కేంద్రమంత్రి బీఎల్ వర్మ మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ తరహాలో తెలంగాణలోనూ గూండా రాజకీయాలను అంతం చేసి, ప్రజలకు సుపరిపాలన అందజేస్తామని చెప్పారు. "పార్లమెంట్ ప్రవాస్ యోజన"లో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించేందుకు బీఎల్ వర్మ రాష్ట్రానికి వచ్చారు. శుక్రవారం ఓరుగల్లుకు వచ్చిన ఆయనకు బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సినేషన్?సెంటర్?ను బీఎల్ వర్మ పరిశీలించారు. ఆ తర్వాత నక్కలగుట్టలోని హరిత హెూటల్?లో మీడియాతో మాట్లాడారు. ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్.. ఒక్కటన్నా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, పేదలకు ఇండ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం నిధులు ఇస్తుంటే.. కేసీఆర్ వాటిని ఇతర పథకాలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం తెచ్చిన ఆయుష్మాన్?భారత్? పథకంలో చేరకుండా పేదలకు వైద్య సదుపాయాలను దూరం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములు చేయాలి: బిఆర్ఎస్ఎస్ రాష్ట్ర కన్వీనర్ శ్రీధర్ యాదవ్



వార్తా మిర్రర్, సంస్థాన్ నారాయణపురం : బీసీలక ప్రతి ఒక్క పార్టీ రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి రాజ్యాధికారంలో భాగస్వాములను చేయాలని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నారాయణపురం గ్రామంలో అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ కు యాదవ సంఘం భవనం భవనానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మునుగోడులో బిసి ఓటు బ్యాంకు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ప్రాధాన్యత ఇస్తారని బీసీలంతా ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. త్వరలోనే బీసీల తో కలిసి నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తానని బీసీలంతా కాంగ్రెస్కు అండగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఎస్ మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, అందెనరేష్ ,ముఖేష్, సోమనబోయిన లింగస్వామి యాదవ్, దంటిక శరత్ యాదవ్, నరేందర్ యాదవ్, శ్రీశైలం, విజయ్, మల్లేష్ పాల్గొన్నారు.


# ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

919949222450



## నార్మల్ మదర్ డైరీ ఎన్నికల్లో డైరీ డైరెక్టర్‌గా భువనగిరి టిఆర్ఎస్ నేత కస్తూరి పాండు ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ : నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల సహాయక సహకార సంఘం (నార్మల్ మదర్ డైరీ) ఎన్నికలలో భాగంగా మన భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సూచనలతో భువనగిరి నియోజకవర్గ టీ. ఆర్.యస్ పార్టీ డైరీ డైరెక్టర్ గా బస్వాపురం గ్రామానికి చెందిన పాల సంఘం ఛైర్మెన్ కస్తూరి పాండు ని అభ్యర్థి గా భువగిరి ఎం.పీ.పీ. నరాల నిర్మల వెంకటస్వామి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు పార్టీ పెద్దలు బల్గురి మధు సుధన్ రెడ్డి , కేశవపట్నం రమేష్ మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ అధ్వర్యంలో పార్టీ కాండిడేట్ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమములో సత్యనారాయణ రెడ్డి ర్యాకల శ్రీనివాస్ , డైరెక్టర్ రామ్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు ఎన్నబోయిన సత్యనారాయణ బస్వాపురం గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం గారు,మన్నేవారి పంపు సర్పంచ్ పాండు , బి ఎన్ తిమ్మాపురం పాల సంఘం ఛైర్మెన్ జిన్న నర్సింహ, మాజీ ఛైర్మెన్ ఉడుత శ్రీశైలం , గణేష్, నరేష్ పాల్గొన్నారు.



### చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బూడిద బిక్షమయ్య గౌడ్‌కు ఆహ్వానం పత్రం అందజేసిన రజక సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కు ఆహ్వాన పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో చిన్న కందుకూరు సర్పంచ్ యాదాద్రి రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

## కెసిఆర్ ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు ఆడపడుచులకు ఎనలేని గౌరవం

### ర్యాకల సంతోష. తాజ్పూర్ ఉపసర్పంచ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమని అందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ఏటా వారికి ఎనలేని గౌరవం ఇస్తుందని పండగ పూట సంతోషంగా ఉండాలని ఆడబిడ్డలకు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు బతుకమ్మ కానుక మహిళలకు సముచిత గౌరవం దక్కిందని తెలిపారు.



## కలకొండ ప్రభుత్వా హై స్కూల్‌కి వంటగది నిర్మిస్తున్న ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 23 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఐక్యత పౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థుల కు వంట గది రేకుల షెడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం కలకొండ హై స్కూల్లో కొనసాగుతున్న రేకుల షెడ్డు నిర్మాణ పనులను చూసి విద్యార్థులు ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఫౌండేషన్ సభ్యులు సత్యం, చంద్రశేఖర్.రమేష్

## ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి: జిల్లా ప్రధాన కార్యదర్శి



చౌటుప్పల్ వార్త మిర్రర్ : దసరా సెలవుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలు ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చల్లాల పురుషోత్తమా చారి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే సెలవుల్లో అన్ని కేటగిరి ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. గత 5 సంవత్సరాలుగా బదిలీలు జరగక, గత 7 సంవత్సరాలుగా పదోన్నతులు లేక ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నిరాశతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న విద్యా సంవత్సరంలో నూతన విద్యా విధానం అమలు పరచాలని, ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలని ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. శాశ్వత ప్రతిపాదికన స్కావెంజర్లలను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రాంట్ వేతనాలు అందజేయాలని, మన ఊరు- మన బడికి నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

## ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ లిమిటెడ్ కాంపెనీ లో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులకు మద్దతు తెలియజేసిన టీపీసీసీ డెలికెట్, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలోని కంపెనీలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులకు మద్దతుగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రీమియర్ కార్మికులకు 20%వార్షిక బోనస్ అందజేయాలని,25శాతం ఎక్స్ గ్రేషియా అందజేయాలని అన్నారు.కష్టపడి పని చేస్తున్న కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యం యూనియన్ తో కుమ్మకై కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పుడున్న యూనియన్ నాయకుడు మహేందర్ రెడ్డి కార్మికుల బాధలు తెలిసిన వాడు కాదని రాజాకీయల కోసం యూనియన్ అధ్యక్షుడు గా అయ్యాడని ఆరోపించాడు.1965 సంవత్సరం లోనే కార్మికుల చట్టం ప్రకారం బోనస్ అందజేయాలని ఉండగా ఈ కంపెనీ 7కోట్ల లాభాల్లో నడుస్తున్న 8.33శాతం బోనస్ ఇవ్వటం శిగ్గుచేటని అన్నారు.21వేల రూపాయల సాలరీ ఉన్న కార్మికుడికి కూడా బోనస్ ఎక్స్ గ్రేషియా అందజేయాలని అన్నారు..ఈ ఆసమర్ధత నాయకుడి ని ఎన్నుకున్నందుకే కార్మికుల కు నష్టం కలుగుతోందని ఆరోపిస్తూ కనీసం 20శాతం బోనస్ ఇవ్వటం లేదను మండిపడ్డారు ఈ సందర్భంలోనే సి ఐ టి యు చేపట్టిన కార్మికుల నిరసన దీక్షకు మద్దతు తెలియజేయడం జరిగిందని అన్నారు.



## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



మిర్యాలగూడ వార్త మిర్రర్ :అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామం లో గల శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలలో మిర్యాలగూడ అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కే, రవి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే తమకు సమాచారం అందిస్తే సకాలంలో వచ్చి ప్రమాదంలో ఉన్న వారి కాపాడతామని ప్రమాదాలు జరిగినప్పుడు తమకు తాము అగ్నిప్రమాదంలో పడకుండా తమకు తాము ఎలా కాపాడుకోవాలో తగు సూచనలు చేశారు. కొన్ని అగ్ని ప్రమాదాలు చిన్న స్థాయిలో జరిగినప్పుడు ఆ మంటలను ఏ పద్ధతులు పాటించి మంటలను ఆర్పి వేయాలో వివరించారు. భారీ స్థాయిలో అవి ప్రమాదాలు జరిగినప్పుడు పలు జాగ్రత్తలు వహించాలని రావడానికి మళ్ళీ తిరిగి వెళ్లడానికి ఉండే దారులను గమనించాలని అన్నారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను ఎలా ఉపయోగించాలో చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొలిపాక రమాకాంతరావు, ఉపాధ్యాయులు ఫైర్ స్టేషన్ సిబ్బంది బి పుల్లయ్య, శ్రీనివాసు ,పి యాదగిరి ,శంకర్, కె నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రేజీ పిఎస్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ మహోత్సవాలు





వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 23 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో బ్రిలియంట్ స్కూల్ చిన్నారులు ఆటపాటలతో సందడిగా ఊరేగింపుగా బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మాస్టర్ డిగ్రీ కాలేజ్ వివేక విద్యా భారతి గర్ల్స్ హై స్కూల్ అరబిందో స్కూల్ కృష్ణవేణి హై స్కూల్ చిన్నారులు వాళ్ళ ఆటపాటలతో బతుకమ్మ లేస్తూ ఎంతో అంగరంగ వైభవంగా బ్రతకమ్మ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి. జడ్పిటిసి అనురాధ పత్య నాయక్. ప్రజల క్షేమం కోసం పాటుపడే ప్రజాసేవకుడు ప్రజాసంగా కార్యకర్త ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తూ వారి కష్ట సుఖకాలను తెలుసుకొని వారి అండగా ఉండునని వంటి సేవా సంఘం అధ్యక్షుడు సాయిరాం మెడికల్ షాప్ పాపిశెట్టి రాము. మిస్సెస్ పాపిశెట్టి శ్వేతరాము. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్. వర్కింగ్ ప్రెసిడెంట్ తలకొండపల్లి చందు రెడ్డి. ఈ కార్యక్రమం నిర్వాహకులు క్రేజీ పిఎస్. డాన్స్ అకాడమీ. డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్ డైరెక్టర్ రమేష్ నాయక్ ఆమనగల్లు రాజు పాల్గొన్నారు

## ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు

### బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రాసమల్ల శ్రీదేవి

హయత్ నగర్ వార్త మిర్రర్ : పెద్ద అంబర్ పేట్ లో జరిగిన ప్రజా సంకల్ప యాత్ర ముగింపు సభను విజయవంతం చేసిన ప్రజలకు భారతీయ జనతా పార్టీ నాయకులకు భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘాలకు ముఖ్యంగా మహిళా మోర్చా నాయకురాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ప్రజా సంకల్ప యాత్ర ద్వారా తెలంగాణ ప్రజలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ రాష్ట్ర బిజెపి నాయకులు కేసీఆర్ కుటుంబ పాలననీ. టిఆర్ఎస్ అవినీతి పాలన పై ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని రాష్ట్రంలో సంగ్రామ యాత్రలు మునుముందు చేపట్టి రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయాలని లక్ష్యంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు



## దేశంలో పబ్లిక్, ప్రైవేటు రంగాలలో ఎంప్లాయిమెంట్ తగ్గింది

### లేబర్ కోడ్ ల కుదింపు వలన కార్మికుల జీవితాలుడోలాయమానంలో పడతారు.

### ఐఎన్టీయూసీ కార్యదర్శి వి భాస్కర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ యరగాని నాగన్న గౌడ్

న్యూఢిల్లీ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి : ఇండస్ట్రియల్-యూనియన్ టు యూనియన్ సౌత్ ఏషియా యూనియన్ బిల్డింగ్ మరియు ఎం ఎన్ సి సప్లై చైన్ ప్రాజెక్ట్ కార్మికుల హక్కులపై వర్క్‌షాప్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో సెప్టెంబర్ 23-24 సెప్టెంబర్ న్యూఢిల్లీ (భారతదేశం) లోని ది హాన్స్ హోటల్లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సమావేశం శుక్రవారం శనివారం రెండు రోజులు పాటు నిర్వహిస్తుండగా ఈ సమావేశంలో రానున్న కాలంలో గ్రీన్ ఇండస్ట్రీ పాలసీ డెవలప్ చేయుటకు ప్రభుత్వాల ప్రయత్నం మరియు రోబోటిక్ టెక్నాలజీ మహిళా వర్కర్స్ జాబ్ పర్సంటేజ్ పెంచుట గురించి ఇండస్ట్రియల్ ఆల్ కోఆర్డినేటర్స్ మిస్టర్ మతియా ప్రవీణ్ రావు మాట్లాడగా ఐఎన్టీయూసీ కార్యదర్శి వి భాస్కర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ యరగాని నాగన్న గౌడ్ ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశంలో పబ్లిక్



రంగంలో ప్రైవేటు రంగంలో ఎంప్లాయిమెంట్ తగ్గిందని లేబర్ కోడ్ ల కుదింపు వలన కార్మికుల జీవితాలుడోలాయమానంలో పడతాయని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు

### అయోధ్య అఖండ మహా పాదయాత్ర ముగింపు సభకు

## బయలుదేరుతున్న సగర సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ : సగర సంఘం ఐక్యత కోసం హైదరాబాద్ నుంచి అయోధ్యకు మహా పాదయాత్రగా బయలుదేరిన మార్కసురేష్ పాదయాత్ర అయోధ్యకు చేరుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అయోధ్యలో పాదయాత్ర ముగింపు సభ. నిర్వహిస్తున్నట్లు తెలిపారు అయోధ్యకు అఖండ మహా పాదయాత్ర చేస్తున్న రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర ముగింపు అభినందన సభకు సాగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ సూచన మేరకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన సగర సంగం నాయకులు నల్లు బాల బిక్షపతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఏనుకొండ ప్రసాద్ సాగర్ రాష్ట్ర యువజన విభాగం కోశాధికారి సందుపట్ల రామసాగర్ కార్యదర్శి ఉప్పరి మహేందర్ సాగర్ అయోధ్యకు బయలుదేరారు.





## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హుజూర్ నగర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్‌నగర్ పట్టణ ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచితులు చేసే ఫోన్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు,ఓటిపి నెంబర్లు, బ్యాంక్ అకౌంట్ డీటేల్స్ అడిగితే స్పందించవద్దని అన్నారు.సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930 కి కాల్ ఫిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయడం నేరమని తెలిపారు.

### మునుగోడులో టిఆర్ఎస్ ఉనికిని పార్టీ క్యాడర్‌ని కాపాడుకోవడానికి ఆత్మీయ సమ్మేళనాలు వనభోజనాలు

### బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ గెలవలేము అని తెలుసుకొని కనీసం పార్టీ ఉనికిని కాపాడుకోవాలని మండలాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు వనభోజనాల పేరుతో పార్టీ క్యాడర్ని కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని డాన్సులు వేసిన మునుగోడులో గెలిచేది బిజెపి నేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అఖండ మెజార్టీతో విజయం తధ్యమని అన్నారు బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్.



### బాలికల హై స్కూల్‌కి వాటర్ సదుపాయం కల్పించిన గుత్తి బాలస్వామి


వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 23 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంచినీటి ఫిల్టర్ వాటర్ ప్లాంట్ గత ఐదారు నెలల క్రితం నుంచి పనిచేయడం లేదని పి ఈ టి మేడం సుశీల గుత్తి బాలస్వామి దృష్టికి తీసుకురావడం జరిగింది బాలస్వామి వెంటనే స్పందించి సుమారు 500 మంది విద్యార్థుల కోసం మంచినీటి సౌకర్యం ముఖ్యమని వాళ్లు కూడా ఫిల్టర్ వాటర్ తాగాలి అని చెప్పేసి తన సొంత ఖర్చులతో పదివేల రూపాయలు ఖర్చు చేసి హైదరాబాద్ నుంచి దానికి సంబంధించిన మెకానిక్ అని పిలిచి బాగు చేయించడం జరిగింది అందులో భాగంగానే ఈరోజు స్కూలు యాజమాన్యం గుత్తి బాలస్వామి అన్న గారిని స్కూల్ వినిపించి స్కూలు యాజమాన్యం విద్యార్థుల సమక్షంలో శాలువతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి అమంగల్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ టిఆర్ఎస్ నాయకులు విఠాయి పల్లి రమేష్ వింజమూరి రమేష్ గుత్తి శేఖర్ శ్రావణ్ సుమన్ నాయక్ ప్రధాన ఉపాధ్యాయులు కే పద్మ జి హెచ్ ఎం ఇన్చార్జి బి సుగుణ పి ఈ టి సుశీల పి కుసుమ పునర్వాస్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది



### దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, సియస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

దేవరకొండ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం నాడు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాతృనాయక్,గోలి యాదగిరి, యన్.వి.టి వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడాకారులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దడంలో ఒక క్రమబద్ధంలో క్రమశిక్షణతో మెలగడానికి వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గర్వకారణం అని ఈ సమాజంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని అలాంటి యువకులని తయారు చేయడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కూడా చాలా గొప్పదని అలాంటి వ్యాయామ ఉపాధ్యాయులను మనం ఈరోజు సన్మానించుకోవడం గర్వకారణమని అన్నారు. సిఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు గోలి యాదగిరి మాట్లాడుతూ తాను ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య అనుసంధాన కర్తగా ఉంటూ అలాగే పేద విద్యార్థుల ఉన్నత చదువులకై తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామ్యా నాయక్, రిటైర్డ్ పిఈటి నారాయణరెడ్డి, పంతులాల్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, జే.చంద్రయ్య, టి.శ్రీనివాస్,తస్లీమ్,ఇద్దయ్య,లెనిన్ బాబు,రంగా,పంతులల్, మహిళ ఉపాధ్యాయురాలు జయ, వేదవతి, రెహానా, రజిత, శోభ, సరిత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు...

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పొందిన మిర్యాలగూడ ఆర్డీవో



మిర్యాలగూడ వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 31 మంది రెవెన్యూ డివిజన్ అధికారులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదోన్నతులు పొందిన వారిలో మిర్యాలగూడ ఆర్డిఓ బి రోహిత్ సింగ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందడం పట్ల పలు ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ రెవెన్యూ డివిజనల్ అధికారి గా భూ సమస్యల ను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకునే వారని ఉద్యోగ సంఘ నాయకులు అన్నారు.

# బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

### తెరస పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సాయిరాం మెడికల్ షాప్. పాపిశెట్టి రాము





వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 23 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో బ్రిలియంట్ హైస్కూల్ కేడిఆర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు హాజరై విద్యార్థినులతో బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న తెరాస రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి,అమనగల్లు జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రామన్న, అమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురమల్ల సుభాష్, రమేష్ నాయక్, రైతు సంఘం అధ్యక్షుడు రూపం వెంకన్న, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రాజు నాయక్, ప్రభు శంకర్, రైసల్, కళ్యాణ్, ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, సతీష్ ,సుమన్ ,వినోద్, మున్సిపల్ మరియు మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు బ్రిలియంట్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు

## మిర్యాలగూడలో రెండు ఆసుపత్రులు, ఐదు ల్యాబ్ లు సీజ్ చేసిన వైద్యాధికారులు






మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడలో అపరిశుభ్రంగా ఉన్న ఆసుపత్రులతో పాటు వైద్యం సక్రమంగా అందించని ఆసుపత్రులను శుక్రవారం వైద్యాధికారులు సీజ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండల్ రావు, డిప్యూటీ వైద్యాధికారి కేస రవి ఆధ్వర్యంలో ఆకస్మికంగా ఆస్పత్రులు తనిఖీలు చేశారు. మిర్యాలగూడలోని 16 ఆసుపత్రులను తనిఖీలు చేయగా రెండు ఆసుపత్రులను సీజ్ చేయటంతో పాటు ఐదు ల్యాబ్ లను మూసివేశారు. అదే విధంగా మరో ఆరు ఆసుపత్రులకు షోకజ్ నోటీసులు జారీ చేశారు. వైద్యాధికారులు సీజ్ చేసిన ఆస్పత్రులలో సాయి రిత్విక ఆసుపత్రి, శ్రీ చాణక్య చిల్డ్రన్స్ ఆస్పత్రులు ఉన్నాయి. అదే విధంగా సీజ్ చేసిన ల్యాబ్ లలో ఆదిత్య హాస్పిటల్స్ లోని ఎక్రే ప్లాంట్ సీజ్ చేయడంతో పాటు వసంత మెటర్నిటీ హాస్పటల్ లోని ల్యాబ్, పద్మావతి హాస్పిటల్ లోని ల్యాబ్ , అను మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ల్యాబ్, ఎలైట్ ఆసుపత్రిలోని ల్యాబ్ లను సీజ్ చేశారు. వీటితోపాటు అసౌకర్యంగా ఉన్న మరో ఆరు ఆసుపత్రులకు ఆస్పత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. షోకాజు నోటీసులు జారీచేసిన ఆస్పత్రులలో ఎలైట్ చెస్ట్ హాస్పిటల్, యశోద జనరల్ హాస్పిటల్, ప్రసాద్ హాస్పిటల్, శ్రీ సాయి డయాగ్నస్టిక్స్ సెంటర్ హాస్పిటల్, శ్రీ సూర్య హాస్పిటల్ ఉన్నాయి. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల తనిఖీలలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ హాస్పటల్ తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు . పేదలకు అందించే వైద్యం తో పాటు ఆసుపత్రిలోని సౌకర్యాలు, వైద్యులు, ల్యాబ్ సౌకర్యాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

# గర్భిణి స్త్రీలు పోషక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని పోషణ మాస వారోత్సవాల సందర్భంగా జరిగిన జరిగిన కార్యక్రమంలో ఇంచార్జ్ సిడిపిఓ హేమదేవి 10వార్డు కౌన్సిలర్ గుండా ఫణి కుమారి 6 వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి రాంగోపి 8వ వార్డ్ కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ పోషణ పోషణ మాస వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హుజూర్నగర్ లోని 6వ సెంటర్ 11వ సెంటరు 15వ సెంటరు గోవిందపురం 1,2 అనుముల గూడెం అంగన్వాడి కేంద్రాల గ్రామ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు లబ్ధిదారులకు పోషక ఆహార%శీ% పై అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమతుల్య ఆహారం తయారీ విధానాన్ని లబ్ధిదారులకు వివరించినారు. పోషక ఆహార ప్రదర్శన నిర్వహించినారు గర్భిణీలకు సీమంతాలు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు పిల్లలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామంలో తాలూకాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల్లో కూడా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాలూకాస్థాయి క్రికెట్ పోటీలను సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శరీరానికి వ్యాయామంతో పాటు మానసిక ఒత్తిడిని కూడా జయించవచ్చన్నారు. చాలామంది క్రీడల్లో తమ సత్తాను చాటి దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రీడలకు కూడా తగిన సమయం కేటాయించాలని ఆయన సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడల్లో పాల్గొనేవారు క్రీడా స్ఫూర్తిని పాటించాలని అన్నారు ఓటమి చెందిన టీంలు మనోధైర్యం కోల్పోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ లో మొత్తం 33 టీములు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, మొదటి రోజు మూడు మ్యాచ్ లు నిర్వహించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ గోపి నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, సుంకిరెడ్డి సుహాసిని, సురేష్ రెడ్డి, సతీష్ రెడ్డి, బాల్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి మోతిలాల్ నాయక్, సర్పంచులు నారాయణ, భక్యానాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, పత్యానాయక్, నాయకులు వెంకటయ్య,గోపాల్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్, చంద్రశేఖర్, జగన్, సత్యం, రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్ కోసం దివంగత నేత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జ్ఞాపకార్థం గ్రంథాలయం నిర్మాణం



దేవరకొండ సెప్టెంబర్ 23 వార్తా మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్ కోసం దివంగత నేత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జ్ఞాపకార్థం గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగింది అని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ లు అన్నారు.దేవరకొండ పట్టణంలో రూ.60లక్షలతో నిర్మించిన గ్రంధాలయని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జైపాల్ రెడ్డి పేరుమీద నిర్మించిన భవనాన్ని ఆయన సమకాలికులు అయిన కే కేశవ రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు.విద్యా ఉంటే ఎంతటి కష్టాలను అయిన జయించవచ్చు అని వారు తెలిపారు.మెరుగైన విద్యను అందించడంతోనే రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేయగలం అనే సంకల్పంతో ముఖ్యమంత్రి పాఠశాలలు,కళాశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు అని వారు తెలిపారు.నాలెడ్జ్ ఉంటే గల్లీ నుండి ఢిల్లీ స్థాయి కి ఎదగవచ్చని జైపాల్ రెడ్డి నిరూపించారు అని వారు పేర్కొన్నారు.ఆయన చదువుకున్న కళాశాల ప్రాంగణంలో ఆయన జ్ఞాపకార్థం గ్రంధాలయాన్ని నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు.నేటి యువత ఆదర్శనేతలను ఆదర్శం గా తీసుకుని వారు ఎంచుకున్న రంగాల్లో విజయాన్ని సాధించాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు,జడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచుతాం శ్రీధర్, నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,దేవరకొండ ఎంపీపీలు నల్లగసు జాన్ యాదవ్,మాధవరం సునీతజనార్ధన్ రావు,వంగల ప్రతాప్ రెడ్డి,సూదిని జైపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు, దేవరకొండ నియోజకవర్గ టిఆర్ఎస్ నేతలు,తదితరులు పాల్గొన్నారు.




## సహాయంలో ముందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 23 : కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల గట్టు ఇప్పలపల్లి గ్రామం చెందిన కళ్యాణ్ కార్ ఈశ్వర్ భాయ్,ఈరోజు ఉదయం చనిపోవడం జరిగింది, ఇట్టి విషయాన్ని మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ట్రస్ట్ ద్వారా 3,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దాహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబానికి తన అనుచరుల ద్వారా అందజేయడం జరిగింది. అదేవిధంగా ఇటీవల మరణించినటువంటి బోర దేవయ్య కి మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య కర్నాటి పాపిరెడ్డి కత్తి భాస్కర్ రెడ్డి బంగారుగడ్డ రాజశేఖర్ కళ్యాణ్ కార్ దేవాజి కళ్యాణ్కర్ శీను,తదితరులు పాల్గొన్నారు,



## ఆశా కార్యకర్తల సేవలు మరువలేనివి : ఎంపీపీ పార్వతి చందు నాయక్

చందంపేట సెప్టెంబర్ 23 వార్త మిర్రర్: చందంపేట మండల కేంద్రము లోని ప్రాథమిక వైద్యశాలలలో ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను పంపిణి చేశారు. కరోనా నియంత్రణలో ఫ్రంట్‌లైన్ వారియర్స్??గా పనిచేసిన ఆశా కార్యకర్తల సేవలు మరువలేనివని, కోవిడ్ ను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో వైద్య శాఖకు తోడుగా ఆశ కార్యకర్తలు అండగా నిలబడి సహకారం అందించడం గొప్ప విషయం అని,ఆశా సేవలు మరువలేని,కోవిడ్ సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించారని చందంపేట ఎంపీపీ పార్వతిచందునాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ విజయ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మీయ ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానోత్సవం

డిండి(గుండ్లపల్లి)సెప్టెంబర్ 23 వార్తమిర్రర్: డిండి మండలంలోని ఏంపిపిఏస్ ప్రతాప్ నగర్ యందు ఇటీవల అంతర్జిల్లా బదిలీలో భాగంగా ఈ పాఠశాల నుండి నాగర్ కర్నూల్ జిల్లా కు వెళుతున్నా ఉపాధ్యాయులు ఎ.లక్ష్మయ్య,ఎం.ప్రసాద్ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సామ్యనాయక్, గ్రామ సర్పంచ్ శ్రీమతి లక్ష్మి తిరుపతి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడుతూ, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అమోఘం అని,ఇటువంటి వారు బదిలీలో వెళ్ళినపుడు వారిని సన్మానించి పంపడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.పెంటావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.పవన్, వీరబాబు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు,శివ,పరంగి,యాదయ్య,గిరి యాదయ్య, రామారావు, భిష్మాచారి, సైదులు,విద్యార్థులు తదితరులు పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.



## పీసీసీ మెంబర్ డాక్టర్ వేణుధర్ రెడ్డిని సత్కరించిన ఎన్ఎస్యూఐ,యువజన కాంగ్రెస్ నాయకులు

దేవరకొండ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో నూతనంగా పిసిసి మెంబర్ గా నియమితులైన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ని ఆయన స్వగృహంలో ఎన్ఎస్యూఐ,యూత్ కాంగ్రెస్ నాయకులు,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. వారు మునుముందు ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, చలమల విజయ్, యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కొర్ర నాగరాజు నాయక్, చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఓ బీ సి నల్గొండ జిల్లా కార్యదర్శి శివా కుమార్, కంకణాలు భాస్కర్ రెడ్డి, ప్రసాద్, అబ్బనొని రమేష్, జగదీష్, సయ్యద్ మోయిన్ పాషా, చక్రి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## జె ఎన్ టి యు హెచ్ ఓఎస్డీ స్టూడెంట్స్ ఎఫైర్ బానోత్ ధర్మానాయక్ డిప్యూటేషన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 జే ఎన్ టి యు : జీఎన్ టీయూహెచ్ ఓఎస్డీ స్టూడెంట్స్ ఎఫైర్ బానోత్ ధర్మానాయక్ డిప్యూటేషన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఏవీఎన్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు జేఎన్టీయూ విద్యార్థులు. అంతకు ముందు బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మా నాయక్ ను డిప్యూటేషన్ మీద వేరే చోటకు పంపవద్దని ఈ సందర్భంగా విద్యార్థులు డిమాండ్ చేశారు. అతన్ని జేఎన్ టీయూ నుండి రిలీవ్ చేయొద్దని రిజిస్టార్ మంజూర్ హుస్సేన్ కి కూడా వినతిపత్రం సమర్పించారు. ధర్మా నాయక్ వచ్చిన తర్వాత విద్యార్థులకు సంబంధించి ఎన్నో సమస్యలు కొలిక్కి వచ్చాయని, హాస్టళ్లలో వసతులు మెరుగయ్యాయని ఇలాంటి తరుణంలో మంచి అధికారిని వేరే చోటకు పంపడం సరికాదని విద్యార్థులు కోరారు.

### వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల వైస్ చైర్మన్ కొన్నే సంపత్ రజక



వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల చైర్మన్ గా అక్కరాజు శ్రీనివాస్ మరియు వైస్ చైర్మన్ కొన్నే సంపత్ రజక , నియమతులయ్యారు, రజక జాతి కొరకు పని చేసే నాయకులని వైస్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులుగా నియమిస్తూ జీఓ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా కొన్నే సంపత్ రజక మాట్లాడుతూ రవీంద్ర భారతిలో జరిగే ఐలమ్మ 127 వ జయంతి కార్యక్రమం లో పార్టీ లకు సంఘాలకు అతీతంగా రజక సోదర సోదరి మనులందరు పాల్గొని మన రజక జాతి ఐక్యతను ప్రభుత్వానికి చాటాలని అన్నారు

# నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిరక్షణ కమిటీ



హుజూర్‌నగర్ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి : నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిరక్షణ కమిటీ నేడు మెయిన్ కెనాల్, బ్రాంచీల క్షేత్రస్థాయిలో పర్యటించి ఆందోళన వ్యక్తం చేసింది. మునగాల హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిశీలించి సంబంధిత అధికారి జై ఈతో మాట్లాడి నేటి విడుదలకు సంబంధించి మెమొరండం ఇవ్వనైనది. అధికారులు చెబుతున్న దానికి వాస్తవ పరిస్థితి భిన్నంగా యున్నది. ఇదే బృందం హుజూర్నగర్ వద్ద ముత్యాల బ్రాంచ్ కాలవలోకి దిగి పరిశీలించింది. మోకాటి లోతున, కాలువ అడుగుభాగములో నీరు పోతున్నది. అధికారులేమో వచ్చిన నీరంతా పాలేరు పోకుండా ముత్యాల బ్రాంచ్ కి వదిలామంటున్నారు. ఈ బ్రాంచ్ కి 1760 కీస్ చెక్కులు వదిలితేనే చివరి భూములకు నీరంధక కృష్ణా నదిపై లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. మూడు రోజుల క్రితం నీరు విడుదల చేసిన నేటికీ 200 క్యూసెక్కులు కూడా కాలువలోకి రావడం లేదు. మట్టపల్లి, మేళ్లచెరువు, గుడిబండ తూముల వద్ద రైతులు ఘర్షణ దిగుతున్నారు. అలాగే మెయిన్ కెనాల్ మీదున్న 42 ఎత్తిపోతల పథకాలు నీరంధక మోటార్లు నడవడం లేదు వీటికిందున్న లక్ష ఎకరాల ఆయకట్టు ఆగమ్య గోచరంగా ఉన్నది. రైతులంతా ఆందోళనతో ఉన్నారు. నాటు వేసి రోజులు గడవక ముందే పచ్చికరిగట్టుమీద ఎండిపోయిన పొలాలు, యూరియా చల్లిన పొలాలు అతి త్వరగా ఎండిపోయి చచ్చిపోతున్నాయి. చివరి పొలాలకు నీరంతాలంటే కనీసం నాలుగైదు రోజులు పట్టే పరిస్థితి, ఈలోపు నీరు పెట్టకపోతే పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాని పరిస్థితి. రైతుల పరిస్థితిని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకటనల మేరకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మేరకు నీటిని యుద్ధ ప్రాతిపదికన విడుదల చేసి పొలాలను రక్షించాలని ఆయకట్టు పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది ఈ పరిశీలన చేసిన వారిలో ఆయకట్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు, హుజూర్నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, హుజూర్నగర్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ కోటా లక్ష్మీనరసింహారావు, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కాకి అజయ్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎడ్లవిజయ్ పట్టణ రైతు సంఘం అధ్యక్షులు జక్కుల రమేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి చంద్రరావు, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలి: పల్లా దేవేందర్‌రెడ్డి



దేవరకొండ సెప్టెంబర్ 23 వార్తా మిర్రర్: అంగన్వాడి టీచర్లకు ఓటర్ నమోదు ఓటర్ అనుసంధానం లాంటి కార్యక్రమాల నుండి మినహాయింపు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డిఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి విధులు నిర్వహిస్తూ మరోవైపు బూతు లెవల్ ఆఫీసర్లు గా ఓటర్ నమోదు ఇతర విధులు నిర్వహించడం చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి టీచర్లు కచ్చితంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 4:00 వరకు సెంటర్లో కచ్చితంగా ఉండాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని టీచర్లపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.రెండు రకాల డ్యూటీలు నిర్వహించడం టీచర్లకు కష్టతరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు మహిళల బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభమైతే ఇంటిదగ్గర పనులతో మరోవైపు రెండు డ్యూటీ లను నిర్వహించడం సాధ్యం కావట్లేదని అన్నారు. అంగన్వాడి టీచర్లకు బిఎల్ఓ డ్యూటీ పూర్తిగా రద్దు చేయాలని లేదా తాత్కాలికంగా ఒక పూట మాత్రమే సెంటర్ నిర్వహించి మధ్యాహ్నం నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన ఆర్డిఓకి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఒకవైపు సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఐసిడిఎస్ వాళ్లు ఇతర విధులు నిర్వహించరాదని చెబుతూనే అన్ని రకాల పనులు వారితోనే చేయించడం విడ్డూరంగా ఉందని అన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు ఐసీడీఎస్ అధికారులకు చెప్పి టీచర్లు మానసిక ఆందోళన నుంచి బయటపడేయాలని దేవేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు,రామస్వామి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొలుకుల పల్లి మనేమ్మ, ఇడికుడ అరుణ, సభ్యులు పున్న సరిత,గుంటోజు సునంద, మామిడి శెట్టి పద్మ నేనావత్ సుశీల,జూలూరి వెంకట్ రాములు. తదితరులు పాల్గొన్నారు.

## 82.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో యుజిడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ



వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 శేర్లింగంపల్లి నియోజకవర్గం : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ లో సిగ్నల్ వద్ద రూ. 82.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో తులసి నగర్, నాగార్జున హోమ్స్, ఏ ఎస్ రాజు నగర్, రాం నరేష్ నగర్, శ్రీరామ్ నగర్ కాలనీ లలో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు యు జి డి నిర్మాణ పనులకు కార్పొరేటర్లు శ్రీ నార్నె శ్రీనివాస రావు, శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ఒకవైపు కరోనా మహమ్మారి వంటి విపత్కర పరిస్థితుల్లో అభివృద్ధి ఆగకూడదనే ఉద్దేశ్యం తో సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకం లో గౌరవ మంత్రి కేటీఆర్ సహకారం తో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ రోజు తులసి నగర్, నాగార్జున హోమ్స్, ఏఎస్ రాజు నగర్, రాం నరేష్ నగర్, శ్రీరామ్ నగర్ కాలనీ ల లో సీసీ రోడ్డు మరియు యు జి డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్ల, యు జి డి వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ గారు చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ గారు అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీడిఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రశాంతి, ఏఈ సుభాష్ ,వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్. , హైదర్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు పోతుల రాజేందర్, వెంకట రెడ్డి, రాంబాబు,నక్క శ్రీనివాస్ ,, గోపీచంద్, మూర్తి, ఎం వి రావు, రాంబాబు రాజు, వెంకట రత్నం కుమార్, డి ఎస్ రాజు, కిరణ్ రెడ్డి, వినోద్, లక్ష్మణ రావు, శ్యామ్, భాస్కర్ రావు, హరిప్రసాద్, వెదమూర్థి, జనార్ధన్ రెడ్డి, రాయప రెడ్డి, కిరణ్, కోటిరెడ్డి, రాన్నాజనేయులు, మహేందర్ రెడ్డి, కిషన్ రావు, సత్యనారయణ, కృష్ణ రెడ్డి, పీరయ్య, బ్రహ్మయ్య, హబిబ్, ఎస్ ఏం బాబు, శ్రీకాంత్, నాగేశ్వరరావు, సంజీవరావు, శ్రీనివాస రావు, కుమారస్వామి, సాదా బాలయ్య, మల్లికార్జున రావు, అశోక్, సాంబశివరావు, పప్పు, ఇమ్రాన్, మస్తాన్ రావు, సత్తార్, కృష్ణ, శేకర్, రాజుసాగర్, రాము, వెంకట్, అనీల్, నిరంజన్, కె రాజు, ఆఫ్రోజ్, కృష్ణ కుమారి, విమల, స్వప్న, మాధవి, రేణుక, లక్ష్మి, మరియు డివిజన్ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,ఏరియా,కమిటి మెంబర్లు,బూత్ కమిటి మెంబర్లు,కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి సర్పంచ్‌కి గ్రామస్తులు షాక్

డిండి(గుండ్లపల్లి)సెప్టెంబర్ 23 వార్తమిర్రర్: డిండి గ్రామపంచాయతీ సర్పంచ్ అవినీతి, అక్రమాలకు పాల్పడడుతున్నాడని ఆరోపిస్తూ ఆ గ్రామ ప్రజలు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. అక్రమాలు జరిగిన పది అంశాలపై పూర్తి వివరాలను జోడిస్తూ ఈ నెల 5న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన డీఎల్పీవో నరసింహా రావు డిండి గ్రామంలో విచారణ చేపట్టారు.

**అవకతవకలు జరిగింది వీటిలోనే**

గ్రామ కంఠం భూమి, అక్రమ రిజిస్ట్రేషన్, సర్పంచ్ ఇంటి పక్కన ఉన్న ఇంటిని భయభ్రాంతులకు గురిచేసి ఆక్రమించుకోవడం, భూములను కబ్జా చేయడం, పల్లె ప్రకృతి వనం నిరుపయోగంగా ఉంచడం, గ్రామంలో వీధిలైట్లు వేయకుండానే వేసినట్టు డబ్బులు తీసుకుని అవినీతికి పాల్పడడం, శ్మశాన వాటిక పూర్తయినట్లు రికార్డు చేసి.. ఎలాంటి వసతులు కల్పించకుండా ఉండడం, వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి కల్వర్టును మూసివేయడం,డంపింగ్ యార్డ్ నిరుపయోగం,పల్లె ప్రకృతి పనులలో పూర్తిగా నిర్లక్ష్యం వహించాడని గ్రామస్తులు ఆరోపించిన ఫిర్యాదులో ఉన్నాయి. గ్రామపంచాయతీలో విచారణ చేపట్టి, ఫిర్యాదు అందిన స్థలాలను పరిశీలించినట్లు డీఎల్పీవో నరసింహా రావు తెలిపారు. చేపట్టిన విచారణను, పరిశీలించిన స్థలాల వివరాలను 20 రోజుల లోపల నివేదిక




తయారుచేసి కలెక్టర్కు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎంపీటీసీ బుష్పాక వెంకటయ్య, ఎంపీఓ కేదరీనాథ్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, నాయకులు మేకల కాశన్న, ఏటి కృష్ణ, పున్న దినేష్, పొలం లక్ష్మణ్, విజయ్ కుమార్, కలీం, రాఘవేందర్, వెంకటయ్య, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యూరియా బ్లాక్ దంధాను అరికట్టాలి: అంజయ్య నాయక్, ఎండి మైనుద్దీన్

దేవరకొండ సెప్టెంబర్ 23 వార్తా మిర్రర్ : సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో దేవరకొండ నియోజకవర్గం లో ఫర్టిలైజర్ షాప్ యజమానుదారులపై సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామావత్ అంజయ్య నాయక్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్ మండిపడ్డారు. దేవరకొండ నియోజకవర్గం లో ఫర్టిలైజర్ యూరియా బస్తాలను 260 ఉన్న రేటు అదనంగా 360 నుంచి 370 మధ్యలో బ్లాక్ లో రైతులకు అమ్ముతున్నారు దీనిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ వారి కనుసన్నల్లోనే జరుగుతుందని అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు దీనిపై వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నారని వారు అన్నారు. ఫర్టిలైజర్ నీలి మందులు నాసిరక వస్తువులు దేవరకొండ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని వ్యవసాయ అధికారుల కొరవడిందని దీనిపై స్పందించి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి జూలూరువెంకట రాములు పాల్గొన్నారు.



## రమ్య గ్రౌండ్లో ఉచిత యోగా శిక్షణ తరగతులు

వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 కె పి హెచ్ బి కాలనీ మూడవ ఫేస్ రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యములో రేపు 24/09/2022 శనివారము నుంచి రమ్య గ్రౌండ్ గణేష్ మండపంలో ఇంటర్నేషనల్ యోగ గురు శ్రీ మోర్ల రామకృష్ణ గారిచే ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడును. ఉత్సాహం ఉన్నవారు ఎవరైనా రావచ్చును అందరూ ఆహ్వానితులే ప్రతిరోజు ఉదయం 5 నుంచి 6 గంటల వరకు యోగా తరగతులు ఉంటాయి. ఎవరి మ్యాట్ వారే తెచ్చుకోవాలి. ఆర్గనైజర్ కట్టా నరసింగరావు



## ఉచిత మెడికల్ క్యాంప్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలి : సురేష్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 కుత్బుల్లాపూర్ సర్కిల్ : మ్రి అరుంధతి హాస్పిటల్ సహకారంతో సుభాష్ నగర్ లో విజయ పబ్లిక్ పాఠశాల ఆవరణలో మెడికల్ క్యాంప్ ను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు అరుంధతి హాస్పిటల్ వారు అన్ని రకాల వైద్య పరీక్షలు, సేవలు, ఆపరేషన్ లు కూడా ఉచితంగా చేస్తున్నారు అని అన్నారు. అధిక ఖర్చుల కూడుకున్న డయాలసిస్, క్యాన్సర్, లివర్ గుండె కు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు, ఆపరేషన్ లు ఉచితంగా చేస్తున్నారు, నా డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసి అందుకు అరుంధతి హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజి, శేఖర్, శేషు,పద్మజ రెడ్డి, లక్ష్మి, చందు, విజయ్, జహంగీర్, రాజు, రాధాకృష్ణ హాస్పిటల్ డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అధిక ధరల విక్రయాలను అరికట్టాలి

### తెలకపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రం.. ఎంపిటిసి రెడ్డపాకుల రమేష్



నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ : తెలకపల్లి మండల కేంద్రంలోని మద్యం దుకాణాల్లో మద్యం అధిక ధరల విక్రయాలను అరికట్టాలని తెలకపల్లి ఎంపీటీసీ రెడ్డపాకుల రమేష్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఎక్సైజ్ ఎస్సై బాలవర్ధన్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణదారులు సిండికేట్ గా ఏర్పడి తమ ఇష్టానుసారంగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని వెంటనే ఎక్సైజ్ అధికారులు తగు విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని మద్యం అధిక ధరలను నియంత్రించాలని వారు కోరారు

## జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు దాతల సహకారంతో రూపొందించిన నోటు పుస్తకాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సీసల బస్తిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఈరోజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బేబీ, నాయుడు, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్, రాజకుమార్, సంతోష్, హాజీ, పెయింటర్ రాజు, మురళి, సత్తిరెడ్డి, తెరాస పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## నిషేధిత గుడుంబాను పట్టుకున్న ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్

### ఒక మహిళపై కేసు నమోదు

చిట్యాల వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జూకల్ గ్రామ సమీపంలోని క్రాస్ రోడ్ వద్ద పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ పెట్రోలింగ్ చేస్తుండగా చిట్యాల మండలంలోని పాసిగడ్డ తండాకు చెందిన లావుడ్య శారద (40) అనే మహిళ సంచితో అనుమానాస్పదంగా తిరుగుచుండగా..ఆమె వద్దనున్న సంచిని తనిఖీ చేయడంతో ఆ సంచిలో 20 లీటర్ల గుడుంబా ఉందని.. గుడుంబాను స్వాధీనం చేసుకొని ఆమెను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఎవరైనా నిషేధిత గుడుంబా తయారీ.. రవాణా అమ్మకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోని పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రజాక్



మొగుళ్ళపల్లి వార్త మిర్రర్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ రజాక్ గురుకుల పాఠశాల సిబ్బందిని కోరారు. శుక్రవారం హైదరాబాద్ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వ ఉన్న బియ్యం స్టాకును పరిశీలించి.. క్వాలిటీతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని గురుకుల పాఠశాల సిబ్బందికి సూచించారు. అనంతరం భోజనం తీసుకున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించి వారికి నాణ్యమైన భోజన వసతిని కల్పిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



## సర్వేల్ రచ్చబండలో పాల్గొన్న డాక్టర్ రవి నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా గుడిమల్కాపురం నుండి సర్వేల్ వరకు జరిగిన భారీ ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఆయనతోపాటు దేవరకొండ నియోజకవర్గం పిసిసి డెలిగేట్ సభ్యులు డాక్టర్ రవి నాయక్ పాల్గొన్నారు. అనంతరం సర్వేల్ గ్రామంలో భారీ సభ ఏర్పాటు చేశారు.ఈ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీని టిఆర్ఎస్ ని ఓడించి మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కొర్ర రవి, హనుమ నాయక్, ముణవత్ శంకర్ నాయక్ తదితులున్నారు.

# హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేసి ఆసరా పింఛన్ల కార్డులు పంపిణీ



వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 కూకట్పల్లి నియోజకవర్గం: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కృష్ణవేణి కాలనీ లో ఆసరా పింఛన్ల లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేసి, అల్పాహారం ఏర్పాటు చేసిన కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పించన్ల పథకం చాలా గొప్పది అని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాల తో అలరారిస్తూ ప్రజా సంక్షేమ,అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని, కుల, మత, ప్రాంత, పార్టీ ల భేదం లేకుండా అర్హులైన అందరికీ ఆసరా ఫించన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా గొప్ప మానవతా వాది అని ప్రభుత్వ విప్ గాంధీ కొనియాడారు. అరులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా మరింత మందికి ఆసరా ఫించన్ల ను అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమ్యూనిటీ ఆఫీసర్ ముస్తఫా, హైదర్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు పోతుల రాజేందర్, తెరాస నాయకులు సిందం శ్రీకాంత్, అశ్రాఫ్, గోపిచంద్, ఆప్పీ రెడ్డి, కుమారస్వామి, నక్క శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, కిషన్ రావు, సత్యనారయణ, కృష్ణ రెడ్డి, పీరయ్య, బ్రహ్మయ్య, హబిబ్, అప్పీ రెడ్డి, కుమారస్వామి, యాసిన్, సత్తార్, కృష్ణ, శేకర్, రాజుసాగర్, రాము, మల్లేష్, స్వామి, సుధాకర్ రెడ్డి, వెంకట్, రాజేష్, దానయ్య, రమేష్, సురేష్, గాలయ్య, సన్నీ, కృష్ణ కుమారి, రేణుక, ఏలేంద్ర, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భవనం సందర్శనకు భారీగా తరలివెళ్లిన నాంపల్లి మండల గిరిజనులు

### జెండా ఊపి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్




దేవరకొండ సెప్టెంబర్ 23 వార్తా మిర్రర్ : హైదరాబాద్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన గిరిజన భవనం సందర్శనకు నల్గొండ జిల్లా నాంపల్లి మండలం చెందిన గిరిజనులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో దేవరకొండ శాసన సభ్యులు, రవీంద్ర కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.గిరిజన రిజర్వేషన్ల పెంపు నిర్ణయం ఓ..చారిత్రాత్మక నిర్ణయం అని ఆయన తెలిపారు.2017 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచాలని అసంబ్లీలో తీర్మానం చేసి పంపించిన కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదన్నారు..ఇప్పటికైనా మా గిరిజనుల 10 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ నడి బొడ్డులో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణం చేసి ప్రాంభించుకోవడం శుభ పరిణామమన్నారు.గిరిజన రిజర్వేషన్ పది శాతం పెంపు, త్వరలోనే గిరిజన బంధు,పోడు భూముల సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.దళితబంధు తరహాలో గిరిజన బంధు అమలు చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో గిరిజనుల జీవితాల్లో సరికొత్త అభివృద్ధి వెలుగులు నింపడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మా గిరిజనులు సీఎం కి పట్టం కట్టడం ఖాయం అని ఆయన తెలిపారు.ప్రతి ఒక్క గిరిజనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ కి రుణపడి ఉంటారు అని ఆయన తెలిపారు.గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చిన.. మరిన్ని వరాలు ప్రసాదించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి పాదాభివందనం అని ఆయన తెలిపారు.గిరిజనుల పట్ల కేసీఆర్ మరో సేవాలాల్ మహరాజ్ అని ఆయన కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ బిల్లుకు వెంటనే ఆమోదం తెలుపాలి అని ఆయన అన్నారు.గిరిజన తండాలను గ్రామ పంచాయతీలను చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన గుర్తు చేశారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిచ్చి వాటికి రైతు బంధు వర్తించేలా చేస్తానని ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఉక్కు కర్మాగారం, ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు పై కేంద్రంపై ఒత్తిడి తెస్తామనడం గిరిజనులపై సీఎం కేసీఆర్ కు ఉన్న దార్శనికతకు నిదర్శనమన్నారు.సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల ప్రజాప్రతినిధులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం. జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ కి ఘన సన్మానం

సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ఆమనగల్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి కల్వకుర్తి లో పద్మశాలి భవన్లో ఆత్మీయ అభినందన సన్మాన సభ నిర్వహించారు. కల్వకుర్తికి బయలుదేరిన జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు మరియు, సింగం నాగేష్ గౌడ్ ,మైసిగండి శ్రీనివాస్ గౌడ్, గారికి మార్గ మధ్యలో ఆమనగల్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో వారిని కల్వకుర్తి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం యువ నాయకులు సన్మానం చేయడం జరిగింది.బీసీల సమస్యల పరిష్కారం పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై అలుపెరుగని పోరాటం చేస్తున్న జాజుల శీనన్న గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువ నాయకులు నాగిళ్ల జగన్, గుంద్రాతి కుమార్ గౌడ్, కానుగుల శేఖర్, గుంద్రాతి నరేష్ గౌడ్ ,పెంటయ్య ,వెంకటేష్ గౌడ్, గొడుగు శ్రీశైలం,తల్లోజు మణికంఠ తోట నరేష్ యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి.టీఆర్ఎస్ లను ఓట్ల కోసం వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి

### అభివృద్ధి ఎడుందని నిలదియండి.. కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : బిజెపి టీఆర్ఎస్ లో ఓట్ల కోసం మీ గ్రామాలకు వస్తే తరిమి కొట్టాలి సర్వేల్ లో మీ అందరి చూశాక మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మన కాంగ్రెస్ మన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా గుడిమల్కాపురం నుండి జరిగిన ర్యాలీ అనంతరం సర్వేల్ గ్రామంలో సభ ఏర్పాటు చేయగా, ఈ సభ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ మునుగోడు గడ్డమీద బిజెపిని. టీఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. సగం సగం అభివృద్ధిలతో టిఆర్ఎస్ చేస్తున్న మోసాలను తరిమికొట్టాలని అన్నారు. బీజేపీ మతోన్మాద శక్తులతో ప్రజలను మభ్యపెడుతూ గొడవలకు దారి తీస్తున్న బిజెపిని ఊడ్చి పారేయాలని అన్నారు.తెలంగాణలో ప్రాజెక్టుల పేరుమీద దోచుకుని తింటున్న మంత్రులకు సరైన గుణపాఠం చెప్పాలి అని అన్నారు.ఇందిరమ్మ పాలనలో హైదరాబాదు నుండి విజయవాడ వరకు రోడ్డుపై యాక్సిడెంట్ లతో చనిపోతున్న ప్రజలను చూసి దయాగుణంతో రోడ్డు వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు.ఈ ప్రాంతంలో ధర్మాభిక్షం గౌడ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి లను ఈ గడ్డపై గెలిపించిన ఘనత మీది ఎందుకంటే వారు నిజాయితీగా పని చేస్తారని నమ్మకంతో గెలిపించడం జరిగింది. నమ్ముకున్న రాజగోపాల్ రెడ్డి ఓటు వేసి గెలిపిస్తే ఈయాల కాంట్రాక్టుల కోసం కాషాయం కండు వా కప్పుకొని అమ్ముడుపోయే పరిస్థితి వచ్చింది.అలాంటి వారికి మళ్ళీ ఓటు వేసి గెలిపిస్తే మనల్ని కూడా అమ్మే పరిస్థితి ఏర్పడుతది అని ఆయన పేర్కొన్నారు. సొంత ప్రాజెక్టుల కోసం నమ్ముకున్న పార్టీని పక్కనపెట్టి బిజెపిలో చేరిన రాజగోపాల్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పి మునుగోడు గడ్డ కాంగ్రెస్ గడ్డ.. ఈ గడ్డపైన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి బిడ్డ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకంతో మీ ముందుకు వచ్చానని అన్నారు. ఒకరు కాంట్రాక్టుల కోసం మరొక పదవుల కోసం మీ ముందుకు వచ్చి ఓట్లు అడిగి.గెలిచిన తర్వాత ఎక్కడ అభివృద్ధి అని అడిగితే కూడా ప్రశ్నించే హక్కు లేకుండా చేసే పార్టీలను తరిమికొట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి,పల్లె రవికుమార్, చలమల్ల నర్సింహారెడ్డి, గడ్డం మురళీధర్ రెడ్డి, మన్నే నరసింహారెడ్డి,ఎండి అక్బర్ షబ్బీర్ ఆలీ,గాదరి శంకరయ్య, రాజేందర్ రెడ్డి, మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్, పూర్ణచంద్రారావు, గణం అంజయ్య,ప్రజ్ఞానాయక్,బడే సాబ్,మైలారం రాములు, రాచకొండ రమేష్ బాబు, అందే నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బొబ్బిళ్ళ సుశీలమ్మ వర్ధంతి సందర్భంగా 12వ వార్డులో ఉచిత మెడికల్ క్యాంపు




చౌటుప్పల్, వార్త మిర్రర్: బొబ్బిళ్ళ సుశీలమ్మ రామచంద్రం వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 12వ వార్డులో హెల్త్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డులోని ప్రజలకు బిపి షుగర్ చెకప్ లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం లైన్స్ క్లబ్ చౌటుప్పల్ అధ్యక్షులు కాసుల వెంకటేష్ మాట్లాడుతూ చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 20 వార్డులలో లైన్స్ క్లబ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించామని ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ మరియు లయన్స్ క్లబ్ నాయకులు దాచేపల్లి ప్రకాష్ గుప్తా, కటకం ప్రశాంత్, బొబ్బిళ్ళ మురళి, పోలోజు శ్రీనివాస్ చారి, సత్యనారాయణ చారి, వనం రాజు, కామిశెట్టి చంద్రశేఖర్, అయ్యాడపు ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం

### చింతలగూడెం సర్పంచ్ ఆవుల రేణుక, దామెర ఎస్ఎంసి చైర్మన్ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్,వార్త మిర్రర్ : గ్రామాభివృద్ధికి దివిస్ పరిశ్రమ అందిస్తున్న ఆర్థిక సహకారం అభినందనీయమని చింతలగూడెం, సర్పంచ్ ఆవుల రేణుక, దామెర ఎస్ఎంసి చైర్మన్ శేఖర్ రెడ్డి, అన్నారు. చౌటుప్పల్ మండలంలోని చింతలగూడెం – దామేర, గ్రామాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.1,73,000/– రూపాయల విలువ చేసే నోట్ బుక్స్,స్కూల్ బ్యాగ్,వాటర్ బాటిల్స్,షూస్,హార్లిక్స్ ప్యాకెట్లను దివిస్ పరిశ్రమ యాజమాన్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని దివిస్ పరిశ్రమ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని పాఠశాలలకు అందిస్తూ,విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీలక్ష్మి, బి ఉపేందర్, గ్రామ పెద్దలు నారెడ్డి అభివందన్ రెడ్డి, దివిస్ ఎస్ ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకట రాజ్, ఎస్ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# భాజపా దేశంలో రైతులపై చేస్తున్న ద్రోహాలను చెప్పుకుంటూ పోతే భాజపా నాయకులకు గుడ్డలూడుతాయి

## మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి



చౌటుప్పల్, వార్త మిర్రర్: దేశంలో రైతులపై కసాయి తత్వం చేస్తుంది మోడీ ప్రభుత్వం అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో నూతన గోదాం నిర్మాణం కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కు శంకుస్థాపన కార్యక్రమం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడ్డా కూడా రైతులకు వ్యతిరేకంగా పనిచేశాయని. కెసిఆర్ మాత్రమే రైతులకు 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా పథకాలు, ఇచ్చి రైతు పక్షపాతి గా మారారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇనుకుని ఉన్న బిజెపి ప్రభుత్వాలు సైతం తెలంగాణలో కేసీఆర్ తీసుకొస్తున్న రైతు సంక్షేమ పథకాలను అభినందిస్తున్నారని మాట్లాడుతుండగా. భాజపా పెద్ద కొండూరు సింగిల్ విండో డైరెక్టర్ దూర్క కృష్ణ కలగజేసుకుని ఇది పార్టీ మీటింగు కాదని ఎన్నికల ప్రచార వేదిక కాదని ఆగ్రహించగా. మంత్రి జగదీశ్వర్ రెడ్డి కలుగజేసుకొని బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాలలో రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నారా అని దానికి సమాధానం చెప్పాలని లేకపోతే భాజాపా దేశంలో రైతులపై చేస్తున్న ద్రోహాలను చెప్పుకుంటూ పోతే భాజపా నాయకులకు గుడ్డలు ఊడుతాయని ఆగ్రహంతో ప్రశ్నించారు. ఈరోజు భారతదేశంలో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి విద్యుత్ నల్ల చట్టాలను తీసుకొచ్చి బిజెపి ప్రభుత్వం రైతు నడ్డి విరుస్తుంటే. కేవలం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ రైతులకు రైతుబంధు రైతు బీమా, 24 గంటల కరెంటు ఇచ్చి, సబ్సిడీ కింద రైతులకు పనిముట్లు ఇచ్చి, సకాలంలో ఎరువులు అందించడంతో తెలంగాణలో రైతులు ఆనంద పడుతున్నట్లు. భాజపా రాష్ట్రాల్లో ఆనందపడుతున్నారా దుఃఖిస్తున్నారా అని జవాబు చెప్పాలని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రానికి మోడీ అమిత్ షా ఎన్నోసార్లు వచ్చారని ఒక్క సారైనా తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇచ్చి వెళ్లిపోయారని సమాధానం చెప్పాలని. లేకుంటే గుడ్డలిప్పి కొడతానని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉండి వృద్ధులకు 2000 పెన్షన్లు ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాలు ఆడపిల్లల కన్న తల్లిదండ్రులకు ఊతం ఇవ్వగా. దళిత బంధు పథకంతో దళితుల కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని నింపాయని అన్నారు. దేశంలో రైతులు ప్రజలు బాగుండాలని బిజెపి ఆలోచించడం మానేసి కులాలకు మతాలకు మధ్య చిచ్చులు రేకత్తడమే పనిగా పెట్టుకున్నారన్నారు. దేశంలో ప్రభుత్వ సంస్థలను అమ్మేసి భాజపా నాయకులు దేశ సంపదలను కొల్లగొడుతున్నారన్నారు. విద్యుత్ ను ప్రైవేటు చేయాలని విద్యుత్ చట్టాలను తీసుకొచ్చి. రానున్న రోజుల్లో పేద ప్రజలు దేశంలో కరెంటు బిల్లులు కట్టాలంటే ఇల్లును అమ్ముకోవాల్సిన పరిస్థితి బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. మునుగోడులో భాజపా ప్రజాప్రతినిధులను కొంటుండొచ్చు కానీ మునుగోడు ప్రజలను కొనలేరని కెసిఆర్ అంటే ప్రజలకు ప్రేమ అభిమానం ఉన్నదని మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ కప్పల శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, పట్టణ కమిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

హస్తినాపురం సెప్టెంబర్ 23 వార్త మిర్రర్: ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ శుక్రవారం రోజు గౌరవ శాసనమండలి సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బంజారాహిల్స్ లోని వారి నివాసానికి వెళ్ళి పట్నం మహేందర్ రెడ్డిని కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి చంపాపేట్ మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి పవన్ రమణా రెడ్డి, తిరుమల రెడ్డి ఖాదర్ అన్నుకుమార్ కృష్ణా యాదవ్ ఖదీర్ ప్రవీణ్ రెడ్డి సత్యానారాయణ గంగబాబు శివ మహేష్ నాగరాజు ఖరీం గిరి తదితరులున్నారు .



## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి విరాళం అందించిన కోమటిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2 లక్ష రూపాయల విరాళన్నీ పద్మశాలి నాయకులకు ఆయన కార్యకర్తలు అందజేశారు. ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు సూర పల్లి శివాజీ,వంగరి రఘుపతి, సూరపల్లి వెంకటేశం, సూరపల్లి జవహర్, దోర్నాల అంజయ్య, మేకని రామకృష్ణ, బిజెపి నాయకులు జక్కలి విక్రం, ఉప్పల లింగ స్వామీ,కొనురెడ్డి నరసింహ,ముద్దంగుల నరసింహ,నోముల మాధవరెడ్డి, కరెంటు బిక్షపతి, శీను నాయక్, బచ్చనగోని దేవేందర్, జకర్తి బిక్షపతి,వినోద్, వెంకటేశం, గోల్లూరు యాదయ్య,రాచకొండ గిరి, ఉప్పల నాగరాజు పాల్గొన్నారు



## జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ

వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు దాతల సహకారంతో రూపొం దించిన నోటు పుస్తకాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు అందజేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో జగద్గిరిగుట్ట డివిజ న్ పరిధి సీసల బస్తిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఈరోజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బేబీ, నాయుడు, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్, రాజకుమార్, సంతోష్, హాజీ, పెయింటర్ రాజు, మురళి, సత్తిరెడ్డి, తెరాస పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు ఆర్థికసాయం 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 ఆల్విన్ కాలనీ సర్కిల్ : 124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్-2, బ్లాక్ నెంబర్-128లో నివసించే మొహమ్మద్ హుస్మాన్(56) గుండెపోటుతో మరణించడం విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, CH. భాస్కర్, పోశెట్టిగౌడ్, షకీల్ మున్నా, కైసర్, ఫజల్, అల్లబకాష్, హమీద్ తదితరులు ఉన్నారు.




## రేషన్‌డీలర్స్ ఆధ్వర్యంలో తాహసిల్దార్‌కు సన్మానం

సంస్థాన్ నారాయణపురం. వార్తమిర్రర్ : రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి శ్రీనివాస్ రాజు ని మర్యాద పూర్వకంగా కలిసి రేషన్ డీలర్స్ ఆధ్వర్యంలో సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, ఐతరాజు యాదయ్య,మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య,అధ్యక్షుడు మహేశ్వరం స్వామి,ప్రధాన కార్యదర్శి కొండూరు శంకరయ్య,ఉపాధ్యక్షులు, దువ్వ అంజయ్య,చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యం

**రూ.1.5 కోట్లతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం,**

**రూ.10 లక్షలతో కమిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..**

**ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన సంక్షేమ సంఘం సభ్యులు**



వార్త మిర్రర్ సెప్టెంబర్ 23 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని ఎంఎన్ రెడ్డి నగర్ ఫేస్-1 లో రూ.1.5 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నూతనంగా చేపడుతున్న కమిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదన్నారు. ఎన్ని కోట్లయినా వెచ్చించి కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. గత పాలకుల హయాంలో కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన కాలనీ వాసులు

గత ఏడాది కాలంలోనే రూ.3.37 కోట్లతో కాలనీలో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ, సీసీ రోడ్లు, కమిటీ హాల్ అభివృద్ధికి సహకారం అందించిన సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే కోట్ల రూపాయలను మంజూరు చేసి కాలనీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించిన నేపథ్యంలో కాలనీ వాసులంతా రాబోయే రోజుల్లో తన వెంటే ఉండి మూడవ సారి భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ సంపత్ గౌడ్, టీఆర్ఎస్ ప్రెసిడెంట్ సందు శ్రీనివాస్, ఎల్లగౌడ్, ఇస్మాయిల్, రవీందర్ గౌడ్, పరమేష్, బాపు రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, కరుణాకర్ రెడ్డి, బాలచందర్, జుబేర్, కుమార్, శ్రీకాంత్ రెడ్డి, శివ రామకృష్ణ మరియు నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, వార్డు సభ్యుడు సుధాకర్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్, నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, దేవరకొండ శ్రీనివాస్, శ్రీకాంత్, రాముడు యాదవ్, విజయ్ హరీష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్స్ ,క్రీడ సామాగ్రి అందజేత



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జనగాం పాఠశాలలో మాత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్స్ క్రీడా సామాగ్రిని మాత సంస్థ అధ్యక్షులు సంస్థాన్ నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు మాజీ పూర్వ విద్యార్థి పున్న సురేష్ సహకారంతో రెండు లక్షల విలువ గల కంప్యూటర్స్, ప్రింటర్స్, క్రీడా సామాగ్రిని పాఠశాల యాజమాన్యానికి బహుకరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థులు తమకు చదువుకున్న పాఠశాలలకు వనాలను సమకూర్చడం హర్షానీయమని అన్నారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ,ఎస్ఎంసి చైర్మన్ సోమన బోయిన కృష్ణ కుమార్ యాదవ్, పూర్వ విద్యార్థులు సవిత, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, వంగరి రఘుపతి ,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు


## వైయస్సార్ టిపి జెండాను ఆవిష్కరించిన చీమర్ల అర్జున్‌రెడ్డి




వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 23 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో వైయస్సార్ టిపి జెండాను ఆవిష్కరి ంచిన చీమర్ల అర్జున్ రెడ్డి తలకొ ండపల్లి మండల్ చుక్కాపూర్ గ్రామ ంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను ఆవిష్కరించిన కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి జెండా కార్యక్రమం అనంతరం వివిధ పార్టీల నుండి వైయస్సార్ తెలంగాణ పార్టీలోకి విచ్చేసిన కార్యకర్తలకు పార్టీ కండువాళ్ళతో ఆహ్వానించడం జరిగింది. చుక్కాపూర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాడ్సే భక్తులు గాంధీకి దండ వేయడమా?

### టి పి సి సి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : గాడ్సే భక్తులు గాంధీని పూజించడ మా?, పరమత సహనాన్ని కోరుకున్న మహాత్మా గాంధీని, మతవిద్వేషకులు ఆరాధించడమా??, కేవలం ఓటు బ్యాంకు రాజకీయం కోసమే, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా నాగోలులో గాంధీ విగ్రహానికి పూలమాల వేశారని టి పి సి సి కార్యదర్శి, ఎల్బీనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బండి సంజయ్ పూలమాల వేయడంతో అపవి త్రమైన గాంధీ విగ్రహాన్ని జక్కిడి ప్రభాకర్ రెడ్డి నేతృ త్వంలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలతో శుద్ధిచేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ... గాంధీజీని గాంధీయవాద మార్గాన్ని ఆచరించలేని బిజెపి నాయకులు, ఇప్పుడు గాంధీ మహాత్ముని దండ వేసి దండం పెట్టడాన్ని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా నాగోల్ లో మహాత్ముని విగ్రహా నికి బండి సంజయ్ పూలమాల వేయడం వల్ల ఆ విగ్రహం అపవిత్రమయిం దని అన్నారు. జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శులు సుంకేనపల్లి సుధీర్ రెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి రామిరెడ్డి, కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నరసింహ యాదవ్, దిండు శశిధర్ రెడ్డి, శ్రీనివాస్, బుడ్డా సత్యనా రాయణ, శశిధర్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి, రామకృష్ణ, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యాంశరణ్ రెడ్డి, ఇరిగే రమేష్, గాంధీ నాయక్, మెరుగు రమేష్ రెడ్డి, మసూద్ అలీ, జైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శరత్ రెడ్డి, మంజులా రెడ్డి, కవిత, సంగీత, కల్పన, కిరణ్, నారాయణ, భాస్కరాచారి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్ష రూపాయలు సహాయం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన కరంటోతు నాను నాయక్ అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరుపున 1,00,000 రూపాయల సహాయాన్ని మునుగోడు అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవ్వడం జరిగింది. ఈ యొక్క చెక్కు ని హైదరాబాద్ లోని ఓజోన్ హాస్పటల్ కి వెళ్లి వారిని పరామర్శించి చెక్ ని వారి కుటుంబ సభ్యులకి బిజెపి నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరంటోత్ శ్రీను నాయక్, కడ్తల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038